కథ

# అమ్మ

'తెల్ల రి బారెడు పొద్దెక్కినా బాచిగాడు పక్కమీదినుండి ఇంకా లేవనే దు. అవతల ఆఫీసుకు టైమయిపోతోంది. ఇంకా వాడిని స్కూలుకు డీ చేయాలి. తను ఈరోజన్నా లేటవకుండా ఆఫీసుకు వెళ్లాలి. లేకపోతే ఈర జు కూడా ఆఫీసులో అక్షింతలు తప్పవు.

శ్రీధర్ అప్పుడే డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చున్నట్లున్నాడు. తన పనేమో తను చూసుకుంటున్నాడు కాని కాస్త కొడుకును నిద్రలేపి స్కూలుకు తయారుచేస్తే తనకు కాస్త ల్ఫ్‌గా వుంటుందని అనుకోవటం లేదు. అయి ఈ బాచిగాడితో తనకు విసుగొచ్చేస్తున్నది. ఈ నెలరోజులుగా ఇదే తంతు, ప్రతి పనికి మారాం స్తున్నాడు వెధవ. ఆవిడగారి గారాబంతో వీడు మ మొండిగా తయారయ్యాడు. ఇప్పుడు నేను డలేక చస్తున్నాను వీడితో.

అయినా నిజంగా నిద్రపో న్నవాళ్లను లేపగలం కాని నిద్ర నటిస్తున్నవాళ్లను లే టం ఎవరితరం. వేలెడున్నాడో లేడో వెధవ, తెగ స యిస్తున్నాడు నన్ను. అమ్మనే గౌరవం కూడా లే వీడికి. ఎంతసేపూ 'బామ్మా బామ్మా!' అంటు ఆవిడగారి కొంగుపట్టుకుని వదలనే వదలడు. న్నం పెట్టినా బామ్మే పెట్టాలి. స్నానం చేయించినా బామ్మే చేయించాలి. ఆఖరికి కథలు, కాకరకాయ లు చెప్పినా బామ్మే చెప్పాలి' అని మనసులోనే వి క్కుంటూ బాచిగాడిని నిద్రలేపి అడుగడుగునా పేచీలు పెడుతున్న వాడిని ఎలాగో తంటాలు పడి తయారుచేసి స్కూలుకు పంపేసరికి తాత దిగొచ్చినంత పనయింది మీనాక్షికి.

★ ★ ★

కాంతమ్మగారికి శ్రీధర్ ఒక్కడే కొడుకు. శ్రీధర్ చిన్నతనంలోనే భర్త ప్రమాదవశాత్తు మరణించగా అప్పటినుండి తానే స్వయంగా పెంచి పెద్ద చేసింది. శ్రీధర్‌కి పెళ్లిచే కొడుకు కోడలి ముచ్చట్లు చూసి మురిసిపో యింది. బాచిగాడు పుట్టాక ఆవిడ ఆనందానికి ంతేలేదు. వాడితోనే లోకం అన్నట్లుగా వుంటు . ఆఫీసులకు వెళ్లే కొడుకూ కోడలికీ ఏ ఇబ్బ కలగకుండా వాడి ఆలనాపాలనా అంతా తానే చ సుకుంటుంది.

''మీరుండండి అత్తయ్యా రూ! నేను చేస్తాను'' అని మీనాక్షి ఏదయినా పని యబోతే కాంతమ్మగారు చేయనిచ్చేది కాదు.

''ఆఫీసు నుండి అలసిపో యి వచ్చి ఇంకా ఈ పనులు కూడా ఎందుకమ్మా, నేను చేస్తాలే'' అనేది. అలా ఇంటిపనులు, చంటివా పనులు అన్నీ ఆవిడే చేసేది. ఆ చంటివాడైన చిగాడికి ఇప్పుడు ఆరేళ్లు. వాడికి అమ్మా నాన్న ంటే కూడా బామ్మ మాటే వేదవాక్కు. బామ్మ లేనిదే వాడికి ఒక్క నిముషం కూడా గడవదు. చిగాడిని చూడనిదే వా చిలక పలుకులు విననిదే బామ్మగారికి తోచదు.

అత్తగారి వల్ల మీనాక్షికి కొంత తెరిపిగా వున్న మాట నిజమే అయినా- ఆమెకు తన భర్త, కొడుకు, తను- తమ ముగ్గురు మాత్రమే అయితే హాయిగా స్వతంత్రంగా వుండవచ్చని ఆశ. ఆ ఆశ తీ దారే లేదు. అత్తగారికి శ్రీధర్ ఒక్కడే కొడుకు కా టం వల్ల నాలుగు నెలలపాటు మరెక్కడైనా వుండి వస్తుందంటే కూడా పంపటానికి ఎవరూ లేరు. ఎప్పటికీ ఆమెను తామే భరించాలి. అందుకే రానురాను తనకు తెలియకుండానే ఆమెమీద అయిష్టా పెంచుకోసాగింది మీనాక్షి. అది అపుడపుడు మాటల ద్వారా పిల్లిమీదో, ఎలకమీదో, పిల్లవాడి మీదో పెట్టి మాట్లాడి తృప్తిపడుతూ వుంటుంది. కాంతమ్మగారు ఇవన్నీ పట్టించుకునేది కాదు.

★ ★ ★

అలాంటి బామ్మగారికి అనుకోకుండా అనారోగ్యం ఏర్పడింది. మామూలు జ్వరమే అనుకున్న కాస్తా టైఫాయిడ్‌గా మారింది. పదిరోజులయినా తగ్గని జ్వరం ఇంట్లో పరిస్థితినంతా మార్చేసింది. మీనాక్షి, శ్రీధర్ చెరొక వారం రోజులు సెలవు పెట్టవలసి వచ్చింది. అయినా మరో పదిరోజులకుగాని జ్వరం తగ్గలేదు. జ్వరం తగ్గినా కాంతమ్మగారికి పని చేసే సత్తువ రాలేదు. అత్తగారి పొడ అసలే గిట్టకుండా వున్న మీనాక్షికి ఆవిడకు సేవలు చేయాలంటే మరీ కష్టంగా వుంది. ఎలాగైనా ఆవిడను దూరంగా వుంచాలనే ఆలోచనతో వున్న మీనాక్షికి ఇదొక సువర్ణావకాశంగా తోచింది. నస పెట్టి ఎలాగైతేనేం శ్రీధర్‌ను ఒప్పించి ఆవిడను ఓల్డ్ ఏజ్ హోమ్‌లో చేర్పించి నిశ్చింతగా నిద్రపోయింది. కాని ఆ మర్నాటినుండే అసలు కష్టాలు ప్రారంభమయ్యాయి.

★ ★ ★

''అన్నం కలుపుకొని తినరా'' అంటే ''నాక్కు నోట్లో ముద్దలు పెట్టు. లేకపోతే నేను తినను'' అంటాడు బాచిగాడు.

''బ్రష్‌చేసుకుని పాలు తాగరా'' అంటే ''నువ్వు తాగించు'' అంటాడు. కథలు వింటేగాని నిద్ర రాదంటాడు. పద్యాలు, పాటలు నేర్పమంటా నిద్ర లేచింది మొదలు పడుకునేవరకు పేచీలే వెధవ. ఇంతకీ వీడినని ఏం లాభం. అత్తగారి నిర్వాకమే కదా! మనవడి పల్లన్నీ తీ చివరికి వాడు నామాట వినకుండా తయా సింది. ఇప్పుడు వాడితో నేను పడే అవస్థ చెప్పుకోను. శ్రీధర్‌కి చెప్పినా ప్రయోజనం అని గొణుక్కుంటూ ఇంటెడు చాకిరీ చేయాల్సి వచ్చిందని విసుక్కుంటూ తెగ హైరా పడిపోతున్నది మీనాక్షి.

★ ★ ★

బాచిగాడు బామ్మ కోసం నాలుగురోజులు మారాం చేశాడు. తరువాత ఎవరిమాటా కుండా విసిగించటం మొదలుపెట్టాడు. మా డితే చాలు 'నాకు బామ్మ కావాలి. నేను బామ్మ రకు వెళ్తాను' అని గొడవ చేయటం మొదల ట్టాడు. అందుకే ఈ అల్లర్లు. అలగటాలూను. వాడి అల్లరి భరించలేని మీనాక్షి కోపంతో వాడికి నాలుగు తగిలించింది. బాచిగాడు ఆరున్నొక్క రాగం అందుకున్నాడు.

''ఏరా బాచిగా! ఎందుకురా మమ్మల్ని సతాయిస్తున్నావు వెధవా'' అన్నది. బాచిగాడు ఉక్రోషంగా ''బామ్మనెందుకు ఇంట్లోంచి పంపెయ్యాలి? నాకు బామ్మ కావాలి. ఇప్పుడే కావాలి'' అని పెద్దగా అరిచాడు.

''బామ్మకు ఒంట్లో బాగోలేదు కదా! అందుకే కొన్ని రోజులయ్యాక తీసుకువద్దాం. ఇక్కడయితే ఎవరు చూస్తారు?'' అని నచ్చచెప్పబోయింది.

''ఏం మీరున్నారుగా!''

''మేం ఆఫీసుకెళ్లాలి కదా నాన్నా! అందుకని..''


''అయితే నేను చూసుకుంటాను బామ్మ స్కూలుకు పోను'' అన్నాడు బాచిగాడు.

''అదేంట్రా! నువ్వు స్కూలు మానేస్తే ఎలా? అయినా చిన్నపిల్లవాడివి నువ్వు చూసేదేమిటి?''

''నేనేం చిన్నపిల్లాడిని కాను. నాకు ఆరేళ్లు'' అన్నాడు ఆరిందాలా రెండుచేతులు నడుము మీద పెట్టుకుని, ఛాతీ వెనక్కు వంచుతూ. ''అయినా నాకు తెలీకడుగుతాను. అప్పుడెప్పుడో నాన్నకు జ్వరం వచ్చినప్పుడు, నీకు జ్వరం వచ్చినప్పుడు బామ్మే కదా చూసింది. నాకు జ్వరం వచ్చినప్పుడు కూడా బామ్మే కదా అన్ని పనులు చేస్తుంది. అప్పుడు మనం కూడా ఓల్డ్ ఏజ్ హోమ్‌ ఎందుకు చేరలేదు? మన బామ్మకు మనం చూ పోతే అక్కడ ఎవరు చూస్తారు?'' అంటూ ప్రశ్న వర్షం కురిపించాడు.

వాడి మాటలు విన్న మీనాక్షి అవాక్కయి వాడికి ఏవిధంగా సమాధానం చెప్పాలో తోచలే చిన్నవాడు వాడికి వున్న ఆలోచన తనకు

యింది. అవును.. నిజమే. మన ఇంటి మనిషిని మనమే అశ్రద్ధ చేసి ఓల్డ్ ఏజ్ హోమ్‌లో చేర్పించి బాధ్యత తీరింది అనుకుంటే పరాయివాళ్లు, వాళ్లకు ఎందుకు శ్రద్ధ వుంటుంది? డబ్బు తీసుకుని అన్నీ వేళకు అమరుస్తారే కాని ఆప్యాయత, అనురాగాలను అయినవాళ్లలాగా పంచి ఇవ్వలేరు



కదా! ఈ వృద్ధాప్యంలో ఆత్మీయులకు దూరంగా వుంటే ఆమెకు మనశ్శాంతి ఎలా వుంటుంది? మనశ్శాంతి లేనప్పుడు ఆరోగ్యం కుదుట పడటం మాట అటుంచి, మరికాస్త దెబ్బ తినదూ! పసివాడు ఆమెను గురించి ఆదుర్దా పడుతున్నాడు. సేవలు చేస్తానంటున్నాడు. వాడికి వున్న జ్ఞానం పెద్దవాళ్లం మాకు లేకపోయింది. ఓపిక వున్నన్నాళ్లు ఆమెతో ఇంటి పనంతా చేయించుకుని, ఓపిక లేని ఈ సమయంలో అంత నిర్దాక్షిణ్యంగా దూరం చేయటం ఏం న్యాయం?

పిల్లవాడి పనులన్నీ అవలీలగా చేస్తూ తనకు కొండంత అండగా వున్న అత్తగారిని అనారోగ్య పరిస్థితుల్లో ఇంట్లోనుండి పంపి చాలా తప్పు చేశాను. ఇంట్లో ఎవరికి ఆరోగ్యం బాగుండకపోయినా తల్లడిల్లిపోతూ సేవలు చేసే ఆ తల్లి మనసును గాయపరిచాను. ఆఫీసుకు మరో పదిరోజులు పోకపోయినా కొంపలేం మునిగిపోవు. అమ్మ లాంటి అత్తగారిని దూరం చేసుకోవటమేగాక బాచిగాడికి వాళ్ల బామ్మతో వున్న అనుబంధాన్ని అర్ధం చేసుకోలేకపోయాను అని. పశ్చాత్తాపంతో కృంగిపోయింది మీనాక్షి. అంతేకాకుండా బాచిగాడు ప్రతిపనికీ మారాం చేయటం, శ్రీధర్ అన్యమనస్కంగా వుండటం, మనసులో ఏదో తప్పు చేసినట్లు తనకు కూడా అనిపించటం వీటన్నిటివల్ల తను అనుకున్నంత ఆనందాన్ని, అత్తగారు లేనపుడు పొందలేకపోయింది మీనాక్షి.

★ ★ ★

ఓల్డ్ ఏజ్ హోమ్‌కు వెళ్లిన మీనాక్షి, శ్రీధర్‌లను హోమ్ నిర్వాహకులు రంగారావుగారు సాదరంగా ఆహ్వానించి ఆఫీస్ రూమ్‌లో కూర్చోపెట్టారు. కాసేపు మాట్లాడిన తర్వాత రంగారావుగారు ''ఓల్డ్ ఏజ్ హోమ్స్ వృద్ధుల కోసమే కేటాయించాము. ఎంత ఎక్కువమంది వచ్చి మా హోమ్‌లో చేరితే మాకు అంత ఎక్కువ ఆదాయం వస్తుంది. కాని నిజానికి మేము అలా అనుకోవటం లేదు. ఎందుకంటే అనాథలైనవారు, అసహాయులైనవారే మా హోమ్‌లో చేరాలని మేము కోరుకుంటాము. కొడుకులు, కోడళ్లు, మనవలు, మనవరాళ్లు అందరూ వుండి కూడా, వారిచే నిరాదరింపబడినవారిని కూడా ఇక్కడ ఆదరిస్తాము. కాని వారిని కలపటానికే సాధ్యమైనంతగా కృషి చేస్తాము.

ఎందుకంటే పసిపిల్లలు అమ్మమ్మ, నానమ్మల ఒడిలో పెరగటానికి ఇష్టపడతారు. తాతయ్యల చిటికెన వేలందుకుని తడబడే అడుగులు వేయాలని ఉబలాటపడతారు. అది వారి జన్మహక్కు. దానిని మనం దూరం చేయటానికి ప్రయత్నించకూడదు. అనేక కారణాల వల్ల ఉమ్మడి కుటుంబాలు తగ్గిపోతున్న ఈరోజుల్లో పిల్లలకు అమ్మమ్మ, తాతయ్యల దగ్గర పెరిగే అవకాశమే లభించటం లేదు.

అటువంటప్పుడు మీ బాబును అపురూపంగా చూసుకునే బామ్మగారిని మీరు దూరం చేసుకోకండి. ఈ నెలరోజులుగా మనవడి కోసం కలవరిస్తున్న మీ అమ్మగారిని చూసి, నేను చెబుతున్న మాటలు. ఆమె బాబు కోసం మానసికంగా దిగులు పడుతున్నందున త్వరగా కోలుకోలేకపోతున్నారు. మనవడి ముద్దుముచ్చట్లలో, మీ సమక్షంలోనే ఆమె త్వరగా రికవర్ కాగలుగుతారు'' అంటూ ముగించారు.

★ ★ ★

ఇంటికి వచ్చిన కాంతమ్మగారికి బాచిగాడిని చూస్తూనే కొండంత బలం వచ్చినట్లయింది. బాచిగాడైతే బామ్మగారిని చూస్తూనే పరుగెత్తుకుంటూ వచ్చి ఆమెను చుట్టేశాడు. వాడిని చంకనెత్తుకుని ముద్దులు కురిపిస్తున్న అమ్మ ముఖంలో కనిపిస్తున్న ఆనందాన్ని చూస్తున్న శ్రీధర్‌కు, తన చిన్నతనంలో అమ్మ తనను ఎత్తుకుని ముద్దాడిన రోజులు గుర్తొచ్చి ఎందుకో తనకు తెలియకుండానే కళ్లు చెమ్మగిల్లాయి.

మీనాక్షి పోరు పడలేక తల్లిని ఓల్డేజ్ హోమ్‌లో చేర్చినప్పటికీ తను రోజూ వెళ్లి చూసి వస్తున్నట్లు గాని, రంగారావుగారి సలహాతోనే తను ఏమీ పట్టనట్లుగా వున్న విషయంగాని మీనాక్షికి ఎప్పటికీ తెలియకపోవచ్చుగాని, ఇంట్లో వున్న పెద్దవాళ్లను కాదనుకుని దూరం చేసుకుంటే ఇల్లు, మనసు కూడా ఎంత చిన్నబోతాయో మీనాక్షికి అనుభవంలోకి వచ్చినందుకు, ఆమెలో తానాశించిన మార్పు వచ్చినందుకు శ్రీధర్ సంతోషించాడు.

ఇవన్నీ తనకేం పట్టని బాచిగాడు మాత్రం హాయిగా బామ్మ పక్కలో పడుకుని కథలు వింటూ కమ్మగా నిద్రలోకి జారుకున్నాడు. *

అబ్బరాజు జయలక్ష్మి